ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 17.04.2026 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశ పురోగతిలో మహిళల కృషి ఎంతో ఉందని, వారి అనుభవం చట్టసభలకు తోడైతే పాలనా సామర్థ్యం ఎన్నో రెట్లు పెరుగుతుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ విశ్వాసం వ్యక్తం చేశారు.
2. నియోజకవర్గాల పునర్విభజన తర్వాత దక్షిణాది రాష్ట్రాల్లో లోక్‌సభ సీట్ల సంఖ్య తగ్గుతుందన్న ప్రతిపక్షాల ఆందోళనలను కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తోసిపుచ్చారు.
3. పశ్చిమ ఆసియాలో మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో, కీలక రంగాలలో ఎటువంటి ఇబ్బందులు, ఆటంకాలు కలగకుండా చూసేందుకు ప్రభుత్వం తన ప్రయత్నాలను కొనసాగిస్తోంది.
4. నిన్న ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరిగిన ఐపీఎల్ లీగ్ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ జట్టు ముంబై ఇండియన్స్‌పై 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది.

## LS - WOMEN RESERVATION BILLS

రాజ్యాంగ 131వ సవరణ బిల్లు 2026, నియోజకవర్గాల పునర్విభజన బిల్లు 2026, కేంద్రపాలిత ప్రాంతాల చట్టాల సవరణ బిల్లు 2026పై చర్చించేందుకు లోక్‌సభ నిన్న అర్ధరాత్రి వరకు కొనసాగింది. లోక్‌సభతో పాటు రాష్ట్రాల అసెంబ్లీలు, కేంద్రపాలిత ప్రాంతాల అసెంబ్లీలలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచడమే ఈ మూడు కీలక బిల్లుల ప్రధాన ఉద్దేశ్యం.

నిన్న న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘువాల్ సభలో ప్రవేశపెట్టిన రాజ్యాంగ 131వ సవరణ బిల్లు 2026 ప్రకారం, లోక్‌సభ స్థానాల సంఖ్యను ప్రస్తుతం ఉన్న 543 నుండి 850కి పెంచనున్నారు. ఈ 850 స్థానాల్లో 815 మంది సభ్యులు రాష్ట్రాల నుండి, 35 మంది సభ్యులు

కేంద్రపాలిత ప్రాంతాల నుండి ఎన్నికవుతారు. లోక్‌సభ, అసెంబ్లీలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను తక్షణం అమలు చేయడమే ఈ బిల్లు లక్ష్యం.

గతంలో 2023లో చేసిన చట్టం ప్రకారం, కొత్త జనాభా గణన తర్వాతే మహిళా రిజర్వేషన్లు అమలు కావాల్సి ఉంది. అయితే జనాభా గణన, తదుపరి పునర్విభజన ప్రక్రియకు చాలా సమయం పట్టే అవకాశం ఉన్నందున, మహిళా ప్రాతినిధ్యం ఆలస్యం కాకూడదనే ఉద్దేశంతో ప్రస్తుత గణాంకాల ఆధారంగానే పునర్విభజన చేపట్టి రిజర్వేషన్లను అమలు చేయాలని ఈ బిల్లు ప్రతిపాదిస్తోంది.

ఈ చర్చ సందర్భంగా లోక్ సభలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాట్లాడుతూ... దేశ జనాభాలో సగభాగంగా ఉన్న మహిళలను నిర్ణయాధికార ప్రక్రియలో భాగస్వాములను చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. దేశాభివృద్ధిలో 'నారీ శక్తి' కీలక పాత్ర పోషిస్తోందని, విధాన రూపకల్పనలో వారికి తగిన ప్రాతినిధ్యం కల్పించడం అవసరమని పేర్కొన్నారు. దశాబ్దాలుగా మహిళలకు ఈ హక్కును నిరాకరించినందుకు రాజకీయ వ్యవస్థ అంతా సమిష్టిగా బాధ్యత వహించాలని అన్నారు.

**PM-WOMEN-RESERVATION**

ఈ చారిత్రాత్మక చట్టానికి రాజకీయ రంగు పులమవద్దని ప్రతిపక్ష పార్టీలకు ప్రధానమంత్రి విజ్ఞప్తి చేశారు. ఇది దేశ ప్రజాస్వామ్యానికి, అందరికీ మేలు చేస్తుందని, ఈ సమయంలో ఈ బిల్లును వ్యతిరేకించే వారు భవిష్యత్తులో తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని మోదీ హెచ్చరించారు.

**PM-MODI-ON-OPPOSITION**

అభివృద్ధి చెందిన భారతదేశం అంటే కేవలం మౌలిక సదుపాయాలు, రైల్వేలు లేదా ఆర్థిక సూచీలు మాత్రమే కాదని, మహిళల సమాన భాగస్వామ్యం కూడా అందులో భాగమని ఆయన వివరించారు. విధాన నిర్ణయాల్లో 'సబ్ కా సాత్, సబ్ కా వికాస్' స్ఫూర్తిని ప్రభుత్వం కోరుకుంటోందని మోదీ అన్నారు. దేశంలోని సుమారు 6,700 బ్లాక్ పంచాయతీలలో దాదాపు 2 వేల 700 పంచాయతీలకు మహిళలే నాయకత్వం వహిస్తున్నారని మోదీ ఈ సందర్భంగా గుర్తు చేశారు. దేశ పురోగతిలో మహిళల కృషి ఎంతో ఉందని, వారి అనుభవం చట్టసభలకు

తోడైతే పాలనా సామర్థ్యం ఎన్నో రెట్లు పెరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

NSD

**MINISTER AMIT SHAH**

చట్టసభల్లో జరుగుతున్న చర్చ సందర్భంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాట్లాడుతూ... నియోజకవర్గాల పునర్విభజన తర్వాత దక్షిణాది రాష్ట్రాల్లో లోక్‌సభ సీట్ల సంఖ్య తగ్గుతుందన్న ప్రతిపక్షాల ఆందోళనలను తోసిపుచ్చారు. పునర్విభజన ప్రక్రియ వల్ల ఏ ప్రాంతం కూడా సీట్లను కోల్పోదని, పైగా దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం మరింత పెరుగుతుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న 543 లోక్‌సభ స్థానాల్లో దక్షిణాది రాష్ట్రాల బలం 129 అని, కొత్త లెక్కల ప్రకారం లోక్‌సభ మొత్తం స్థానాలు పెరిగినప్పుడు దక్షిణాది రాష్ట్రాల సీట్ల సంఖ్య 195కు పెరుగుతుందని అమిత్ షా వివరించారు.

**AMIT-SHAH**

పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా సమానత్వం, సమతుల్యతను కాపాడేలా ఈ ప్రక్రియ రూపొందించబడిందని పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వం నియోజకవర్గాల పునర్విభజన కమిషన్ చట్టంలో ఎలాంటి మార్పులు చేయలేదని, ప్రస్తుతం ఉన్న చట్టాన్ని యథాతథంగా కొనసాగిస్తున్నామని అమిత్ షా పునరుద్ఘాటించారు.

NSD

**GOVT-WEST ASIA**

పశ్చిమ ఆసియాలో మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో, కీలక రంగాలలో ఎటువంటి ఇబ్బందులు, ఆటంకాలు కలగకుండా చూసేందుకు ప్రభుత్వం తన ప్రయత్నాలను కొనసాగిస్తోంది. దేశ వ్యాప్తంగా పెట్రోలియం ఉత్పత్తులు, LPG నిరంతరాయంగా అందుబాటులో ఉండేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ఎక్కడా ఎల్‌పీజీ కొరత లేదని పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. ఎల్‌పీజీ అక్రమ నిల్వలు, నల్లబజారును అరికట్టడానికి దేశవ్యాప్తంగా తనిఖీలు చేపడుతున్నామని తెలిపింది. ప్రభుత్వం గృహ వినియోగదారులకు ఎల్‌పీజీ సరఫరాకు ప్రాధాన్యత ఇస్తోందని, ఆన్‌లైన్

ఎల్‌పీజీ బుకింగ్‌లు దాదాపు 98 శాతానికి పెరిగాయని పేర్కొంది. గగనతలం తెరిచి ఉన్న దేశాల నుండి విమాన రాకపోకలు యథాతథంగా కొనసాగుతున్నాయని, ఫిబ్రవరి 28 నుండి సుమారు 10.10 లక్షల మంది ప్రయాణికులు ఆ ప్రాంతాల నుండి భారతదేశానికి ప్రయాణించారని తెలిపింది.

NSD

**TRUMP - IRAN**

అణు ఆయుధాల తయారీకి ఉపయోగపడే తన వద్ద ఉన్న యురేనియంను అప్పగించేందుకు ఇరాన్ అంగీకరించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. వైట్ హౌస్‌లో విలేకరులతో మాట్లాడుతూ ట్రంప్... ఇరు దేశాల మధ్య శాంతి ఒప్పందం కుదిరే అవకాశాలు చాలా ఉన్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం విజయవంతంగా చర్చలు సాగుతున్నాయని, ఒకవేళ ఒప్పందం కుదిరితే చమురు సరఫరా సాఫీగా సాగుతుందని, హోర్ముజ్ జలసంధి గుండా రవాణాకు ఎటువంటి ఆటంకాలు ఉండవని ఆయన పేర్కొన్నారు.

NSD

**IPL**

నిన్న ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరిగిన ఐపీఎల్ లీగ్ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ జట్టు ముంబై ఇండియన్స్‌పై 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 195 పరుగులు చేసింది. ముంబై ఆటగాళ్లలో క్వింటన్ డి కాక్ 112 పరుగులతో సెంచరీ చేసి ఆకట్టుకోగా, పంజాబ్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ 3 వికెట్లు పడగొట్టి ప్రత్యర్థిని కట్టడి చేశాడు. 196 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పంజాబ్ కింగ్స్ 3 వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. పంజాబ్ జట్టులో ప్రభ్ సిమ్రాన్ సింగ్ 39 బంతుల్లో 80 పరుగులు చేశాడు. అర్ష్‌దీప్ సింగ్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. ఇక ఈరోజు రాత్రి 7 గంటల 30 నిమిషాలకు అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియంలో గుజరాత్ టైటాన్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్లు తలపడతాయి.

NSD

**SHUKLA MP-I 17.04.2026**

**LS - WOMEN RESERVATION BILLS**

The Lok Sabha sat till late last night to hold discussion on the Constitution (One Hundred and Thirty-First Amendment) Bill, 2026, the Delimitation Bill, 2026, and the Union Territories Laws (Amendment) Bill, 2026. The three legislations are intended to increase the participation of women in the Lok Sabha and the assemblies of States and Union Territories. The Constitution (One Hundred and Sixth Amendment) Act, 2023, popularly known as Nari Shakti Vandan Adhiniyam, provided for the reservation of nearly one-third of seats for women in the Lok Sabha and the legislative assemblies. The objective of the Nari Shakti Vandan Adhiniyam was to ensure greater participation of women in the democratic polity. These three bills have been brought to facilitate the delimitation of territorial constituencies and operationalise the provisions providing for the reservation of one-third of seats for women in the Lok Sabha and legislative assemblies.

The Constitution (One Hundred and Thirty-First Amendment) Bill, 2026, introduced by Law Minister Arjun Ram Meghwal in the Lower House yesterday, is intended to increase the number of seats in the Lok Sabha from 543 to 850. Out of 850 seats, 815 members will be elected from the States and 35 members from the Union territories. The objective of the bill is to implement one-third reservation for women in the Lok Sabha as well as the assemblies of States and Union Territories.

Nari Shakti Vandan Adhiniyam which was passed in 2023 provided that one-third reservation for women will come into effect after the delimitation exercise based on the first census after the commencement of the Act. The Constitution (One Hundred and Thirty-First Amendment) Bill 2026 states that the next census and the consequential delimitation exercise will take considerable time, thus restricting effective and dedicated participation of women in the democratic polity. The objective of the bill is to operationalise one-third reservation for women through delimitation exercise based on the latest published census.

The Delimitation Bill 2026 introduced by Law Minister Arjun Ram Meghwal in the Lok Sabha, provides for the constitution of the Delimitation Commission to undertake the exercise of delimitation, facilitating the reservation of seats for women in the Lok Sabha and the legislative assemblies. The Delimitation Commission is empowered with the task of carrying out delimitation of parliamentary and assembly constituencies and to allocate seats to be reserved for women, including women belonging to the Scheduled Castes and the Scheduled Tribes.

Union Home Minister Amit Shah introduced the Union Territories Laws

(Amendment) Bill 2026 in the Lok Sabha yesterday. The bill seeks to amend the Government of Union Territories Act 1963, the Government of National Capital Territory of Delhi Act, 1991 and the Jammu and Kashmir Reorganisation Act, 2019. The legislation provides for the readjustment of parliamentary and assembly constituencies by the Delimitation Commission.

In his remarks during the discussion on these three Bills in the Lok Sabha, Prime Minister Narendra Modi emphasised that fifty per cent of the country's population should be made a part of decision-making process. He said, Nari Shakti is playing an instrumental role in the development of the country, and this is the need of the hour to give them due representation in the policy-making. The Prime Minister stated that no one should operate under the arrogant illusion that they are magnanimously giving something to the women of India, as it is their right. He emphasized that the entire political establishment is collectively guilty of withholding this right for decades, making this bill a necessary act of atonement.

The Prime Minister appealed to the opposition parties not to give this historic legislation a political colour, as it will be beneficial for all and for the democracy of the country. He said, those who will oppose this legislation now will face the consequences in the future. Mr. Modi said, this will play a crucial role in shaping the direction and future of the country. He stressed that a developed India is not limited only to infrastructure, railways, or economic indicators, but also requires the equal participation of women. He said, the government wants the spirit of 'Sabka Saath, Sabka Vikas' in policymaking.

The Prime Minister said that women's participation in country's parliamentary democracy is not just about numbers, but a commitment to democratic values. He said, out of around six thousand 700 block Panchayats, nearly two thousand 700 Panchayats are led by women. Mr Modi said that country which is progressing today has a significant contribution from women and this must be acknowledged. He said, when this experience becomes part of the House, it will multiply the efficiency many times.

The Prime Minister asserted that no injustice will be done to any state while implementing this law. Mr Modi added that whatever delimitation was carried out in the past, and the proportions that have been followed since then, will remain unchanged.

In a brief intervention during the discussion on this Legislations, Union Home Minister Amit Shah rejected the apprehensions of the opposition regarding reduction in number of Lok Sabha seats in southern states after delimitation exercise. Mr Shah clarified that the proposed framework ensures

that no region will lose seats in absolute terms, and that southern states will see a rise in representation. Mr Shah said, at present out of the 543 seats, the strength of Southern States in the House is 129, which is approximately 23.76 percent and as per the new strength of the Lok Sabha, the number of seats will go up to 195. He added that the exercise is designed to maintain balance and fairness while accommodating changes in population. He also said, the government has not made any changes to the Delimitation Commission Act and the existing Act has been repeated as it is.

**SANJIO EP-I 16-04-2026**

**GOVT-WEST ASIA**

Government is continuing its efforts to ensure preparedness and smooth functioning across key sectors amid the evolving situation in West Asia. In a statement, the Ministry of Petroleum and Natural Gas assured that it is taking all the measures needed to ensure uninterrupted availability of petroleum products and LPG across the country and no dry-outs have been reported at LPG distributorships. It noted that enforcement actions are running across the country to curb hoarding and black marketing of LPG, and as of yesterday, more than 2 thousand 5 hundred raids were conducted. The Ministry further added that PSU Oil Marketing Companies have strengthened surprise inspections, and till yesterday, it imposed penalties on 238 LPG distributorships, suspending 63 LPG distributorships.

It said that the government is prioritizing the supply of LPG to domestic households and as of yesterday Online LPG bookings have increased to about 98 percent across the industry. The Ministry underlined that since the 3rd of this month, PSU Oil marketing companies have organized more than 5 thousand 6 hundred awareness camps for 5 Kg FTL Cylinders and more than 69 thousand 5Kg FTL cylinders were also sold. As of yesterday, a total of 8 thousand 453 - 5 Kg FTLs were sold through more than 5 hundred camps. Since March, about 4.58 lakh PNG connections have been gasified, and about 5.1 lakh additional customers have registered for new connections.

The Ministry mentioned that flight operations are continuing from countries where airspace is open. Since February 28 , around 10 lakh 10 thousand passengers have travelled from the region to India. The Embassy of India in Tehran has so far facilitated the movement of over 2 thousand 3 hundred Indian nationals from Iran to Armenia and Azerbaijan for onward

travel to India. It noted that port operations across the country are normal and no congestion has been reported.

**<<<>>> PRIYA/2006**

**SHUKLA MP-II 17.04.2026**

**TRUMP - IRAN**

US President Donald Trump has claimed that Iran has agreed to hand over its enriched uranium that could be used to build nuclear weapons. Trump told reporters at White House that both countries are close to a peace deal. Trump said that the US and Iran are going through a very successful negotiation and there is a very good chance they are going to make a deal. US President said that if the deal happens, there will be free oil, an open Strait of Hormuz and everything will be nice.

US and Iran failed to reach an agreement in the 21-hour marathon peace talks in Islamabad last weekend, with Washington insisting that Tehran refused to give up its right over enrichment of nuclear fuel. US Vice President JD Vance had stressed that if America's "red lines" on Iran's nuclear ambitions are met, "then this can be a very good deal for both countries. Washington has proposed a 20-year freeze on Iran's uranium enrichment in its proposal, but Tehran had said it could only agree to do it for five years.

Earlier, Tehran had proposed suspending uranium enrichment for up to five years, which was an offer that the Trump administration rejected, insisting on 20 years. Trump administration's earlier demand was that Iran permanently end all domestic enrichment amid concerns it could provide a pathway to nuclear weapons capability. Iran has always insisted it does not seek a nuclear weapon and its nuclear programme is for peaceful purposes.

**VISHAL/NET/0545**

**SHUKLA MP-II 17.04.2026**

**IPL**

In IPL Cricket, Punjab Kings defeated Mumbai Indians by 7 wickets in a league match at Wankhede Stadium in Mumbai last night. Chasing 196 for victory, Punjab Kings overhauled the target with 7 wickets in hand and 21

balls to spare. Earlier, put into bat, Mumbai Indians were 195 for the loss of six wickets in stipulated 20 overs. Prabhsimran Singh contributed dazzling 80 off 39 for Punjab, while Quinton de Kock scored magnificent 112 off 60 for Mumbai. Arshdeep Singh picked up 3 wickets for Punjab while AM Ghazanfar scalped 2 wickets for Mumbai. Arshdeep was adjudged player of the match.

Today, Gujarat Titans will take on Kolkata Knight Riders at Narendra Modi Stadium in Ahmedabad at 7.30 PM.

**CB/TV/NET/0402**